

ఆర్‌టిసిలో ఏడువేల మందికి ఉద్యోగోన్నతులు

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఏ పీ ఎ స్ ఆ ర్ టి సి కార్మికులు- ప్రయాణికులు రెండు కళ్ల లాంటివారు అని, త్వరలో ఆర్‌టిసిలో రాష్ట్ర వ్యాప్తంగా ఏడువేల మందికి ఉద్యోగోన్న తులు కల్పించ నున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరులో రూ.54.51 లక్షలతో నిర్మించిన ఏపీఎస్ఆర్‌టిసి ఉద్యోగుల వైద్యశాల నూతన భవన సముదాయాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. స్త్రీశక్తి అమలలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పటిష్టంగా అన్ని చర్యలు చేప డుతు న్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆర్టీసీలు ప్రక్షాళనకి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగా 8 డిపోలకు సంబంధిం చి కొన్ని వేలమంది మంది ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారని, వారందరి ఆరోగ్యం దృష్ట్యా వైద్యశాలను ప్రారంభించామన్నారు. ఈహెచ్ఎస్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చా మన్నారు. ప్రతి ఒక్కరూ ఈ వైద్య సేవలను సద్విని యోగం చేసుకోవా లన్నారు. తిరుపతి, చిత్తూరు లో సుమా రు గా 14 కోట్ల రూపా యలతో ఏపీఎస్ ఆర్టీసీకి సంబంధిం చిన డిస్పెన్సరీస్ ప్రారంభించా మని తెలిపా రు. చిత్తూరు లోనూ 54.51 లక్షల రూపాయ లతో ఆర్టీసీ బస్సు ప్రాంగ ణం లోనే ఇది ఏర్పాటు చేశా మన్నారు. విశ్రాంతి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాటు చేశా మన్నారు. ఈ వైద్యశాలలో రోజుల సగటుకు ఇసిజి ఎనిమిది మందికి, ల్యాబ్ టెస్ట్ 30 మందికి, డ్రెస్సింగ్ ఇద్దరికీ, ఇంజక్షన్ లో పది మందికి ఇస్తున్నా రన్నారు. దీన్ని ఉద్యోగస్తుల సద్వి నియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చా రు. త్వరలో అన్ని డిపోలలో ఎలక్ట్రికల్ బస్సులు నడపడానికి చర్యలు చేపట్టడం జరుగు తుందని సుమారు ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 16 నెలల కాలంలో సుమారు 1,450 బస్సులు కొనుగోలు చేశామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతల పట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమల రావు, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కె నారాయణరావు, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఆర్టీసీ జోనల్ మేనేజర్ జోన్-4, పూల నాగరాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి పి రాము, తదితరుల ఉపాల్గొన్నారు.



డిస్పెన్సరీని ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సత్వర పరిష్కారం చూపాలి: కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్‌యస్‌లో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 380 అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. కలెక్టర్ వారితో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మీ, కుసుమ కుమారి, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికిఅధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగు తుందన్నారు

కుప్పం: కుప్పం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడ పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. సోమవారం కుప్పం మండల పరిషత్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా పిడి ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన ప్రతి వినతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంతవరకు పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సోమవారం 20 మంది తమ సమస్యలు పరిష్కరించాలని పీడీకి అర్జీలు ఇచ్చారు.కార్యక్రమంలో డీఈలు గురువారెడ్డి, పురుషోత్తం, తహశీల్దార్ లు చిట్టిబాబు, ప్రకాష్, అధికారులు పాల్గొన్నారు.

కాటేసిన కరెంటు తీగలు

ఇద్దరు మృతి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మామిడి తోపులో అడవి జంతువులకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు వ్యక్తులతో పాటు ఓ అడవి పంది మృతి చెందింది. బండ్ల దొడ్డి గ్రామానికి చెందిన కుప్పయ్య కుమారుడు గోవిందస్వామి (32), మొగిలప్ప కుమారుడు కుట్టు (45) ఆదివారం రాత్రి గ్రామ సమీపంలోని ఆదివారం రాత్రి మామిడి తోపుకు కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లారు. అక్కడ అడవి జంతువులకు అమర్చిన విద్యుత్ తీగలను తగలడంతో ప్రమాద వశాత్తు అక్కడికక్కడే మృతి చెందారు. వీరి సమీపంలో అడవి పంది విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. మృతుడు గోవింద స్వామికి ఒక కొడుకు, కూతురు, భార్య వున్నారు. కుట్టెప్పకు ఇద్దరు కొడుకులు, భార్య ఉన్నారు. స్థానికుల సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బంగారు పాలెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. కేసు దర్యాప్తు చేస్తున్నా మని డిఎస్‌పి డేగల ప్రభాకర్ తెలిపారు.

అడవి పంది ఖననం



గోవిందస్వామి



కుట్టు (ఫైల్ ఫొటోలు)

అ డ వి పందిని పోస్టు మార్టం నిర్వ హించి ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ మల్లప్ప, అటవీ శాఖ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు, కొండ య్య, లక్ష్మీ, ప్రసన్న పాల్గొన్నారు. గోవింద స్వామి, కుట్టుల మృతితో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఆ గ్రామంలో కన్నీటి పర్యంత మయ్యారు.

విద్యుత్ తీగలు తొలగించాలి

అడవి జంతువులను వేటాడేందుకు అమర్చిన కెవి విద్యుత్ తీగను వెంటనే తొలగించాలని స్థానికులు కోరు తున్నారు. విద్యుత్ తీగలు సామాన్యుల ప్రాణాలు తీస్తున్నాయని, వారి కుటుంబాల్లో విషాదం నెలకొం టోందన్నారు. వారు అనాథలుగా మిగిలిపోతున్నారని వెంటనే విద్యుత్ తీగలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

సుగుణ ఫుడ్ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి

- అక్రమ లాకౌట్ అన్యాయం
- సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షుడు వాడ గంగరాజు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : పలమనేరు నియోజక వర్గంలో గంగవరం వద్ద ఉన్న సుగుణ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ అక్రమంగా లాకౌట్ ప్రకటించడం దారుణమని కార్మికులకు చట్టప్రకారం ఇవ్వాల్సిన సౌకర్యాలు కల్పించాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యం లో కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా లాకౌట్ ప్రకటించడం సరైంది కాదన్నారు. ఆలస్యంగా సంస్థ వద్ద గోడకు కాగితం అంటించి లాకౌట్ ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. దీన్ని చూసిన తర్వాత కార్మికుల అడగగా ఒక నెల వేతనం మాత్రమే ఇస్తామని చెప్పడం దారుణం అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో డీసీఎల్‌కు ఫిర్యాదు చేస్తే యాజమాన్యంతో మాట్లాడే సందర్భంలో వారికి మీరు ఏమి ఇస్తారో అది రాతపూర్వకంగా ఇవ్వాలని ఆదేశించారన్నారు. దీంతో రెండు నెలల వేతనాలు గ్రాట్యూటీ ఇస్తామని రాతపూర్వకంగా స్లిప్ ఇచ్చారు లాకౌట్ ప్రకటించినప్పుడు చట్ట ప్రకారం మూడు నెలల వేతనాలు గ్రాట్యుటీ బకాయి ఉన్న పీఎఫ్ చివర నెల వేతనంలో15 రోజులు వేతనంతో కూడిన నష్టపరిహారం, సర్వీసును బట్టి చెల్లించాలని స్పష్టంగా ఉన్నప్పటికీ అవేమి ఆ స్లిప్పులో తెలపలేదన్నారు. ఇప్పటికైనా లేబర్ అధికారులు, కలెక్టర్ జోక్యం చేసుకొని వీధినపడ్డ కార్మికులకు నష్టపరహారం చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.



సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సుగుణ ఫుడ్ ఫ్యాక్టరీ కార్మికులు

2వ ఏఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి

డిఎంఅండ్‌హెచ్‌ఓకి సిఐటియు వినతి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు 2వ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో డిఎం అండ్‌హెచ్‌ఓకి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ రెండవ ఏఎన్ఎం లు అన్ని రకాల పనులు చేస్తున్నప్పటికీ అతి తక్కువ వేతనం తీసుకుంటూ సుదూర ప్రాంతాలకు వెళ్లి పని చేయడం ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉన్నారన్నారు. జాబ్ చార్ట్‌లో మాత్రం స్థానికంగానే పని చేయాలని ఉన్నప్పటికీ వేరే వేరే జిల్లాలకు ప్రాంతాలకు బదిలీ చేయడం అతి తక్కువ వేతనాలతో ఎలా సాధ్యమ వుతుందని ప్రశ్నించారు. గతంలో లాగా యూనిఫామ్, అలవెన్సులు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సుప్రీం కోర్టు చెప్పినట్లు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు.



రిటైర్మెంట్ వయసు 62 సంవత్స రాలకు పెంచాలని, యాప్‌ల భారం తగ్గించి పని ఒత్తిడి తగ్గించా లన్నా రు. ప్రభుత్వం ఇప్పటికైనా రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా దశలవారి పోరాటాలు చేపడు తా మని హెచ్చరించారు. ఈ నెల 10వ తేదీ డిఎంహెచ్‌ఓ ఆఫీస్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఏనుగుల వరుస దాడులు

- భారీ స్థాయంలో పంట పొలాలకు నష్టం
- భయం గుప్పెట్లో రైతులు

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల పరిసర ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా వరుస ఏనుగులు రైతుల పొలాలపై దాడి చేసి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. నిత్యం అర్ధరాత్రి దాటాక ఏనుగుల గుంపు పొలాలపై వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. దీంతో రైతులు పంట పొలాల వద్దకు వెళ్లేందుకు సైతం భయాందోళకు గురవుతున్నారు.

పులిచెర్ల మండలం పాళ్లెం పంచాయతీలో సోమవారం తెల్లవారుజామున 16 ఏనుగుల గుంపు వ్యవసాయ పంట పొలాలపై దాడి చేసింది. ఈ దాడిలో పాళ్లెం పంచాయతీ కోటపల్లి కు చెందిన పెద్దబ్బ నాయుడు, మురళి నాయుడు, బాబు నాయుడు, సయ్యద్ భాష, వీరభద్ర నాయుడు, దామోదర్ నాయుడు, జైపాల్ అనే రైతులకు చెందిన మామిడి తోటలో ఏనుగుల గుంపు ప్రవేశించి మామిడి చెట్లను విరిచేసి విధ్వంసం సృష్టించాయి. ప్రతిరోజు ఈ ఏనుగుల గుంపు దాడుల వల్ల రైతులు నష్టపోతునే ఉన్నారు. శాశ్వత పరిష్కారం మాత్రం అధికారు లు చూపడం లేదు. ప్రతిరోజు అర్ధరాత్రి దాటాక అడవుల్లోంచి ఏనుగులు గుంపు బయలుదేరి అడవులకు సరిహద్దులో ఉన్న పంట పొలాలపై దాడులు చేయడం క్రమంగా జరుగు తూనే వున్నాయి. ఇదే క్రమంలో సోమవారం తెల్లవారుజామున బయలు దేరిన ఏనుగుల గుంపు దారిలోని వరి పంటను తొక్కుకుంటూ మామిడి తోటల్లో ప్రవేశించి చెట్లను విరిచేసి, చుట్టూ ఉన్న కంచె ను చెల్లాచెదురుగా పడేసి ఉదయం అయ్యేసరికి అడవుల్లోకి చేరు కుంటున్నాయి. బాధిత రైతులు శాశ్వత పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు.



కృష్ణా జలాలతో చెరువులకు జలకళ

- ఆదుకున్న హంద్రీ-నీవా కాలువ
- తీరనున్న నీటి కష్టాలు

ప్రజాశక్తి- వి కోట : కృష్ణా జలాల తరలింపుతో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. హంద్రీ- నీవా కాలువ ద్వారా ప్రవహిస్తున్న ఈ నీటితో మండలంలో నీటి కష్టాలు తీరనున్నాయి.

కృష్ణా జలాలతో చెరువులకు జలకళ

హంద్రీ-నీవా కాలువల ద్వారా ప్రవహించిన కృష్ణా జలాలు మండలంలోని చెరువులకు జలకళను తీసుకొచ్చాయి. జులై 17న ముఖ్యమంత్రి చంద్రబాబు నందికొట్కూరు హంద్రీ-నీవా ఫేస్..1 ద్వారా రాయలసీమకు నీటిని విడుదల చేశారు. మల్యాల ఎత్తిపోతల ప్రాంతం నుండి కుప్పం బ్రాంచ్ కెనాల్ కు సుమారు 600 కిలోమీటర్లు ప్రయాణించి నీరు చేరుకుంది. ఈ కాలువ ద్వారా సుమారు 110 చెరువు లను నింపడం ద్వారా సుమారు 6300 ఎకరాల విస్తీర్ణంలో భూమిని సాగులోకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ పథకం చేపట్టారు. అందులో భాగంగా మండల పరిధి లోని కృష్ణాపురం పంచాయతీ మోట్లపల్లి, పెద్ద బర్నేపల్లి పంచాయతీలలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని ఎగువప్రాంతాలకు తరలిస్తున్నారు.

ఆదుకున్న హంద్రీ-నీవా కాలువ

మండలంలోని తోట కనుమ, కృష్ణాపురం , బోడిగుట్లపల్లి, నెర్నిపల్లి, వీకోట, పెద్ద బరినేపల్లి, కొంగాటం తదితర పంచాయతీల మీదుగా హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పంకు తరలి వెళుతున్నాయి. హంద్రీ-నీవా ద్వారా ప్రవహిస్తున్న కృష్ణా జలాలతో దాదాపు 16 చెరువులను పూర్తి స్థాయిలో అధికారులు నింపారు. మండలంలో మొత్తం 140 చిన్న, పెద్ద చెరువులు ఉండగా సాధారణ వర్షాలకు మరో నాలుగు చెరువులు పూర్తి స్థాయిలో నిండాయి. మిగిలిన చెరువులలో కూడా ఆశాజనకంగా ఈ సంవత్సరం వర్షపు నీరు చేరింది. ముఖ్యంగా మండలంలోనే 126 ఎకరాల విస్తీర్ణంలోని వీకోట కీలపల్లి పెద్ద చెరువు పూర్తి స్థాయిలో నిండడంతో మరో ఐదు సంవత్సరాల పాటు తాగునీటి సమస్య తలెత్తే పరిస్థితి లేదని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర వర్షాభావంతో చెరువులలో నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి, సరైన పంటలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల పొలాల పక్కన జలాలు తరలి వెళుతుండడంతో తమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వి కోట మీదుగా ప్రవహిస్తున్న హంద్రీ- నీవా జలాలు



కృష్ణా జలాలతో నిండిన కీలపల్లి పెద్దచెరువు

తీరనున్న నీటి కష్టాలు



కుప్పం ప్రాంతానికి హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు రాకతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. గతంలో వికోట ప్రాంతంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో అప్పులు చేసి తమ పంటలను కాపాడు కునేందుకు ఎన్ని బోర్లు వేసినా ఫలితం లేకపోయేది. వ్యవసాయానికి నీరు లేక అలమటిస్తూ అప్పుల పాలైన రైతుల కష్టాలు తీర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి దూర దృష్టితో కృష్ణా జలాలను కుప్పం ప్రాంతానికి తీసు కొచ్చారు. దీంతో ఈ ప్రాంతంలో నీళ్లు లేక పొట్టకూటి కోసం పట్టణాల బాట పట్టిన రైతులు నేడు తిరిగి తమ గ్రామాల బాట పట్టే అవకాశం ఏర్పడింది. ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపట్టిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు..

- గజేంద్ర, స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్.

రైతుల హర్షం



కరువుతో అలమటించే మండల రైతుల పట్ల కూటమి ప్రభుత్వం చొరవతో హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు తీసుకురావడంతో చెరువులు నిండాయి. ఈ ప్రాంతంలో నీటి కష్టాలు తీరనున్నాయి. రెండు ఎకరాల పొలంలో పది బోర్లు వేసి నీళ్లు రాని రైతులు ఉన్న పరిస్థితుల్లో ప్రస్తుతం పాత బోర్లలోనే పుష్కలంగా నీరు వస్తుండటంతో నీటి బెంగ తీరనుంది. కృష్ణా జలాలు రాకతో రైతులు అప్పుల ఊబి నుండి బయటపడి, మళ్లీ పాత రోజుల లాగా ఇంటి నిండా ధాన్యం నిల్వ ఉండే రోజులు రానున్నాయి.

- రమేష్, రైతు, దాసార్లపల్లి.



ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చి మోసపోవద్దు..

- కుప్పం రెస్కోలో ఎలాంటి ఉద్యోగాలు లేవు
- రెస్కో చైర్మన్ ప్రతాప్

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ(రెస్కో)లో ఉద్యోగాలు కల్పిస్తామని కొంతమంది నిరుద్యోగుల వద్ద డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, రెస్కోలో ఉద్యోగాలు ఇస్తామన్న వారి మాటలు నమ్మి మోసపోవద్దని రెస్కో చైర్మన్ ప్రతాప్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రెస్కో పరిధిలో అవసరానికి మించి ఉద్యోగ నియామకాలు చేపట్టారని వాటిపైనే చర్యలు తీసుకున్నందుకు ఇప్పటికే పాలకవర్గం సన్నద్ధమైనట్లు తెలిపారు. రెస్కోతోపాటు ఎలాంటి సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తామని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. రెస్కో సంస్థకు లైసెన్స్ రెన్యువల్ కాకపోయినా గత ప్రభుత్వ హయాంలో పెద్ద మొత్తంలో ఉద్యోగాలు ఇచ్చారని, ప్రస్తుతం కొంతమంది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రూ.2 నుండి ఐదు లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారని అలాంటి వారిపై డీఎస్పీకి ఫిర్యాదు చేస్తామని రెస్కో పాలకవర్గం స్పష్టం చేసింది. ఉద్యోగాల కోసం డబ్బులు వసూలు చేసిన వ్యవహారంలో సంస్థ ఉద్యోగుల ప్రమేయం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు తులసి నాథ్, అనసూయ,అమీర్,ఆర్ముగం, శివ,బసవరాజు, బాల గంగాధర్, ముని వెంటప్ప, పాల్గొన్నారు.

పెట్రోల్ ధరలు తగ్గించాలి: కాంగ్రెస్

ప్రజాశక్తి -పుంగనూరు: ఏపీలో వున్న పెట్రోల్ ధరలు ఏ రాష్ట్రంలోనూ లేదని కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షుడు సజ్జాద్ భాష సోమవారం డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. భారతదేశంలో ఎక్కువ రేటు ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ ధరలు ఉన్నాయని వాటిని తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకొని పెట్రోల్ మీద వేస్తున్న టాక్స్ ని తగ్గించుకోవాలి అని చెప్పారని, కాని పెట్రోల్ మీద వేస్తున్న టాక్స్ ని తగ్గించుకోవాలని సూచించారు. ప్రభుత్వం వివిధ సంక్షేమాల పథకాలు గ్యాస్ సిలిండర్లు 3, బస్సు ఫ్రీ వంటి వాటికి ఖర్చు పెడుతున్న లక్షలాది కోట్లు రాష్ట్రంలో మహిళలకి, సామాన్యునికి పెట్రోల్ ధరలలో తగ్గించకపోవడం దురదృష్టకరం అన్నారు.

రాష్ట్రానికే ఆదర్శంగా కుప్పం

- కుప్పంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ వాహనాలు
- మహిళల కోసం టెంట్ టాయిలెట్స్
కుప్పంలో వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్.. స్వచ్ఛబడి
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం నియోజకవర్గంలో ఎక్కడ చెత్తకుప్పలు కనబడకుండా రాబోయే రెండు మూడు నెలల్లో పూర్తిస్థాయిలో చెత్తను తొలగించి రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దు తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ పీడీ వికాస్ మర్మత్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ్ ఆంధ్ర ఉద్యమానికి సీఎం చంద్రబాబు రథసారధిగా మారి గడిచిన 11 నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టి స్వచ్ఛత విషయంలో దేశంలోనే ఏపీకి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు.

కుప్పంలో స్వచ్ఛ బడి

చిన్నప్పటి నుండే వేస్ట్ మేనేజ్మెంట్ పట్ల పిల్లలకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకు వచ్చేందుకు కుప్పం నియోజకవర్గంలో స్వచ్ఛ బడిని సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశంలో సర్క్యులర్ ఎకానమీ విడుదల చేసిన మొదటి రాష్ట్రం ఏపీ నేనని, చెత్తపై ప్రభుత్వం యుద్ధం చేస్తోందన్నారు.


గత ప్రభుత్వం చెత్త ప్రభుత్వం

గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్తను ఎక్కడికక్కడ వదిలి వెళ్ళిన గత ప్రభుత్వం చెత్త ప్రభుత్వమని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సైతం 14 వేల టన్నుల చెత్తను గత ప్రభుత్వం అలానే వది లేసిందని ఆ చెత్తను ఇప్పటికే క్లియర్ చేశామని, ఏ రోజు చెత్తను ఆ రోజే క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు.

కుప్పంలో వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్

కుప్పం నియోజకవర్గంలో చట్ట సేకరణకు 130 ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు మూడు చక్రాల సైకిల్ ఇతర వాహనాలను ఇస్తామన్నారు. కుప్పంలో వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటుకు ఇప్పటికే నిధులు మంజూరు చేశామని, ఐటీసీ సహకారంతో కుప్పం నియోజకవర్గ ప్రజలకు పెద్ద ఎత్తున చెత్త పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం టెంటు టాయిలెట్లను ఏర్పాటు చేస్తామని, ఇందుకు కుప్పంలో శ్రీకారం చుడుతున్నామన్నారు. స్వచ్ఛ కుప్పం స్వర్ణకుప్పంకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు తులసి నాథ్, అనసూయ, అమీర్, ఆర్ముగం, శివ, బసవరాజు, బాల గంగాధర్, ముని వెంటప్ప, ఆరోగర పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్ : గేట్‌వే ఆఫ్ చిత్తూరు జిల్లాను ఆదర్శంగా తీర్చు దిద్దుతామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె పట్టాభిరామ్ పేర్కొన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలిసి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలపై నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఛైర్మన్ మాట్లాడుతూ చిత్తూరు నగర పరిధిలోని డంపింగ్ యార్డులో 16 ఎకరాల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించే పనులు రూ. 13 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. డిసెంబర్ 31 కల్లా పనులు పూర్తిచేసి, వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలగిస్తామని, జనవరి నుంచి ఏపీ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ద్వారా పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. చిత్తూరు నగరంలో రోజు వారీగా తయారవుతున్న సుమారు 65 టన్నుల వ్యర్థాలను ఏరోజుకా రోజు ప్రాసెస్ చేసి రీసైక్లింగ్ చేసేలా చర్యలు తీసు కుంటామన్నారు. చిత్తూరు నగర రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కృషి చేస్తున్నారని.. మరింత అభివృద్ధి చేసేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా సహకరిస్తామన్నారు.



కుప్పంలో

కుప్పం డంపింగ్ యార్డ్ పని తీరు భేష్

ప్రజాశక్తి-కుప్పం: 'కుప్పం మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ పనితీరు భేష్' అని ఎంతో ఎంతో బాగుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ పీడీ వికాస్ మర్మత్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కమిషనర్ శ్రీనివాసరావు తో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కమిషనర్ పట్టాభి రామ్ కుప్పం డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లో భవిష్యత్తు లో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్ర మాలను గురించి మున్సిపల్ అధికారులు వివరిం చారు. మున్సిపాలిటీ పరిధిలో సేకరిస్తున్న చెత్త నుండి సంపద సృష్టిస్తున్న తీరును స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ అభినందించారు.



కుప్పం డంపింగ్ యార్డ్‌ను పరిశీలిస్తున్న పట్టాభిరామ్



విద్యార్థినులకు స్కాలర్ షిప్‌లు పంపిణీ చేస్తున్న మంత్రి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

క్రమశిక్షణతో బాగా చదవాలి

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక జీవ కారుణ్య అన్నదాన సత్రం లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ మెరిట్ సాధించిన విద్యార్థులకు జీవ కారుణ్య అన్నదాన సమాజం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా 100 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జీవ కారుణ అన్నదాన సమాజం ద్వారా స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్, టిడిపి సీనియర్ నాయకులు దొరబాబు, నగర మేయర్ అముద, చుడా చైర్మన్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జీవ కారుణ్య సమాజం ఈవో తిమ్మారెడ్డి వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మెరిట్ సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి

ప్రజాశక్తి -విజయపురం (నగరి): మున్సిపల్ పరిధి నెత్తం కండ్రిగ వద్ద సోమవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖాజా మొహిద్దీన్ (26) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందాడు. సీఐ విక్రమ్ కథనం మేరకు తిరుపతి బైరాగి పట్టెడకు చెందిన ఖాజా మొహిద్దీన్ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. చెన్నైలో ఆదివారం ఓ వివాహ వేడుకలకు హాజరు కావడానికి తిరుపతికి వచ్చిన అతను మిత్రులతో కలసి ద్విచక్రవాహనంలో చెన్నైకి వెళ్లి వివాహ వేడుకలకు హాజరై మళ్లీ తిరుపతికి తిరుగు ప్రయాణమయ్యాడు. మార్గమధ్యంలో నెత్తం కండ్రిగ వద్ద స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపు తప్పి బారికేడ్‌ను ఢీకొనడంతో కిందపడ్డాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో వెనుకనే వచ్చిన మిత్రులు స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతను మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు.

మహిళలకు అండగా మహిళా కమిషన్

రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ షేక్ రోకేయా బేగం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : రాష్ట్ర మహిళలకు అండగా మహిళా కమిషన్ పనిచేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ షేక్ రోకేయా బేగం పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో రెండు రోజుల చిత్తూరు జిల్లా పర్యటనలో రెండు రోజుల పర్యటనలో భాగంగా చిత్తూరు లోని సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో చోటుచేసుకున్న దారుణ ఘటనపై ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ వెంకటేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ మహిళా కమిషన్ చిత్తూరులోని సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన దారుణ ఘటన విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ విద్యార్థుల శ్రేయస్సు ప్రతి విద్యా సంస్థలో నిర్ధారించేలా భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన దారుణ ఘటనలో ఈ కళాశాలలో ఎస్.నందినీ రెడ్డి బి.టెక్ (ఐసిఇ), మూడవ సంవత్సరానికి చెందిన విద్యార్థిని ల్యాబ్ పరీక్షకు రికార్డులు సబ్మిట్ చేయలేదని అడగగా తాను నా కుటుంబ సభ్యులతో పెళ్ళికి వెళ్ళి వచ్చానని తెలపగా అందుకు ల్యాబ్ పరీక్షకు అనుమతి ఇవ్వకపోవడం, ఆత్మహత్యాయత్నం ఘటనపై విచారణ చేపట్టామని తెలిపారు. విద్యార్థిపై వారి ప్రవర్తన వ్యవహార తీరును ఘటనకు దారి తీసిన పరిస్థితులను పరిశీలించి నివేదికను కమిషన్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు రాష్ట్రం లోని ప్రతి మహిళకు మహిళా కమిషన్ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం చిత్తూరు లోని సంజీవ్ నగర్ గాంధీ గురుకుల పాఠశాలను సందర్శిం చారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. అనంతరం చిత్తూరు పట్టణంలోని జైళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శాస్త్ర విద్యా పర్యటన అవకాశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "సైన్స్ ఎక్స్‌పోజర్ అండ్ ఎడ్యుకేషనల్ టూర్" కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తరపున ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు రాష్ట్ర, రమాకాంత్ పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం నవంబర్ 6 నుండి 8 వరకు ఢిల్లీలో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు దేశ రాజధానిలోని నేషనల్ సైన్స్ సెంటర్, నేషనల్ మ్యూజియం, రాజ్‌ఘాట్, ఇండియన్ పార్లమెంట్ వంటి ప్రముఖ విద్యా, శాస్త్రీయ మరియు చారిత్రక స్థలాలను సందర్శించనున్నారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పర్యటన విద్యార్థుల్లో శాస్త్రీయ దృష్టికోణం, పరిశోధనా ఆసక్తి, దేశభక్తి, ఆవిష్కరణ మనోభావాన్ని పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. హసన్ బాషా తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎంపికలో చోటు దక్కించుకోవడం పాఠశాల గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. , ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఆనందంతో స్వాగతించారు.



వేగం తగ్గిస్తే క్షేమకరం: సీఐ

ప్రజాశక్తి -వెదురుకుప్పం: వాహనాల వేగం తగ్గిస్తే అందరికీ క్షేమకరమని సీఐ హనుమంతప్ప అన్నారు. మితిమీరిన వేగంతో రోడ్లపై దూసుకు పోయేలా వాహనాలు నడిపే యువతను, చిన్న పిల్లలు వాహనాలు నడిపేందుకు అనుమతిస్తున్న తల్లిదండ్రులను హెచ్చరిస్తూ తప్పనిసరిగా వాహనాలను నడిపేందుకు అనుమతి పత్రాలు ఉండాలని సిఐ సూచించారు. కార్వేటినగరం కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ పిల్లలు సమాజంలో ఎలాంటి పరిస్థితులకు అలవాటు పడుతున్నారో ఇంట బయట గమనిస్తూ తల్లిదండ్రులు బాధ్యతగా చూసుకోవాల్సి ఉందన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు నడిపేందుకు అనుమతి ఇచ్చిన తల్లిదండ్రులకు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ట్రాక్టర్ల యజమానులు, ట్రాలీలకు ముందు వెనుక రేడియం స్టిక్కర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వాహనాలను మితిమీరిన వేగంతో వెళ్తున్నా, చిన్న పిల్లలు వాహనం నడుపుతున్నా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఎవరైనా ఫొటో తీసి పంపవచ్చని గోప్యంగా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమా వేశంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గ స్థాయిలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు గంగాధర నెల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఆంజనేయులు శెట్టి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన ఆరుగురు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో కార్వేటినగరం మండలం కత్తెరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి శశిర, రెండవ స్థానం పి గోవర్ధన్ పరిషత్ ఉన్నత పాఠశాల డిఎం పురం కార్వేటినగరం మండలం, మూడవ స్థానం టి. లిఖిత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాలేపల్లి గంగాధర నెల్లూరు మండలం విద్యార్థులు గెలుపొందారు. రాష్ట్ర స్థాయికి గెలుపొందిన విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గెలుపొందిన వీరికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జీడీ నెల్లూరు హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం, మేనాటం పల్లి హెచ్‌ఎం కేశవ రెడ్డి, టీచర్లు రవి, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఆలయాల అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు నిచ్చారు. చిత్తూరు నగర పరిధిలోని శ్రీ ఆగస్త్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని, ఆలయాల పవిత్రతను కాపాడేలా కమిటీ పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గా ఎన్. చంద్రశేఖర్, సభ్యులుగా ఎస్ లావణ్య, ఎన్. శివకుమార్, వి శ్యామల, బిజీ మురుగేష్, టి మాధవి, ఎం సురేష్, బి ఎన్ రాజేష్, ఎన్.ఎస్.ఇన్నవల్లి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, జనసేన నాయకులు ఎ.కవిత, టిడిపి నాయకులు వెంకటేష్ యాదవ్, పచ్చప్ప, లీలావతి పాల్గొన్నారు.

మాల మహానాడు సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఈనెల 16వ తేదీన మదనపల్లి లోని సిఎస్ఐ జెసిఎం కమ్యూనిటీ హాల్లో జరగనున్న మాల మహానాడు సభను విజయవంతం చేద్దామని మండలంలోని మాల, బడుగు బలహీన వర్గాల ప్రజలను మండల మాల మహానాడు అధ్యక్షులు టి.ఎం. మంజునాథ్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. మండలంలోని నియోజకవర్గంలోని మాల సోదరులు, బడుగు బలహీన వర్గాలు, ఈనెల 16వ తేదీ మాల మహానాడు రాష్ట్ర మహాసభ మదనపల్లి లో కమ్యూనిటీ హాల్ లో నిర్వహించే మహాసభకు అధిక సంఖ్యలో హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మన ఐక్యత చాటి మాల మహానాడు సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి కె.తిప్పయ్య మండల యూత్ లీడర్ వెంకటేష్,డి.రంగప్ప, కృష్ణప్ప,నేర్నిపల్లి వెంకటరమణ,మీసాల జయప్ప, దాసనంపల్లి శివయ్య, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభాదాయకం

ప్రజాశక్తి - చిత్తూరు (యాదమరి) : ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ అన్నారు. చిత్తూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్థాయి నుండి మురళి కృష్ణ హాజరయ్యారు. ప్రకృతి వ్యవసాయం లో ఉన్న విధానాలు, రైతులు తీసుకోవాల్సిన మార్పులు గురించి టిఐ గ్రాఫ్ లు ఎలా వర్క్ చేసి రైతుల ను మార్చవచ్చు అనేది క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మధు సూదన్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏపీ సీఎం ఎఫ్ డి పి ఎం వాసు పాల్గొన్నారు.

అర్జీ దారుల సమస్యలు

పరిష్కరించాలి: తహశీల్దారు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం తహశీల్దారు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీదారులు అందించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దారు లోకనాథ పిళ్లై తన రెవెన్యూ సిబ్బందికి సూచించారు. మొత్తం 18 అర్జీలు స్పందన కార్యక్రమానికి వచ్చాయని తహశీల్దారు తెలిపారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరు నియోజకవర్గస్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీలు సోమవారం పలమనేరు గవర్నమెంట్ హై స్కూల్, లో నిర్వహించారు. ఈ పోటీలకు నియోజక వర్గం లోని ఐదు మండలాలైన పలమనేరు ,గంగవరం, బైరెడ్డిపల్లి, పెద్దపంజాణి, వీ.కోట లాలో మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు 30 మంది పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన విద్యార్థులను ఏంఈఓలు లీలారాణి, బాల సుందరం, హై స్కూల్ హెడ్ మాస్టర్ షంషేర్ అభినందించారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - వెదురుకుప్పం: కార్వేటినగరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సోమవారం పంపిణీ చేశారు. శివాలయం వీధిలోని బూత్ నెంబర్ 89లో టీడీపీ నాయకుడు కొప్పేటి ప్రసాద్, చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కుటుంబ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని కోరారు.

కోటి సంతకాలు సేకరణ

ప్రజాశక్తి - వెదురుకుప్పం: వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీ మంత్రి , డిప్యూటీ సీఎం నారాయణస్వామి , జీడి నెల్లూరు నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి కృపాలక్ష్మి ఆదేశాల మేరకు మండలంలోని దిగువ పల్లెలు పంచాయతీ ఆళ్లమడుగుతూరులో సోమవారం 'ఏపీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకం' అనే అంశంపై కోటి సంతకాలు సేకరణ నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వైసిపి శ్రేణులు నిర్వహించారు. ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ రమణమ్మ, మాజీ సర్పంచ్ ఎర్రయ్య, సురేష్, తురకాలయ్య, మార్ మార్య కొండయ్య, రోజా, రత్నమ్మ,దినా, ప్రియాంక, బుజ్జమ్మ, పప్పీ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళీమాత ఆలయ కుంభాభిషేకం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని బాల గంగానపల్లిలో నూతనంగా నిర్మించిన కాళీమాత అమ్మవారి ఆలయ కుంభాభిషేక కార్యక్రమానికి సోమవారం మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాళీమాత అమ్మవారికి నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మీ పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి, నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మికి ప్రత్యేక వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ సీనియర్ నేత మని రాజరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప రెడ్డి, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చిట్టిబాబు మిరెల్లి, సీనియర్ నేత బలరామిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవిందన్ పాల్గొన్నారు.

శాఖాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - వెదురుకుప్పం: శాఖాహారంతోనే మనిషి జీవితం ఆరోగ్యంగా ఉంటుందంటూ వివిధ మండలాల నుంచి వచ్చిన జానపద కళాకారుల ద్వారా పాటల పాడుతూ స్థానికులకు అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని పచ్చికాపల్లం కూడలిలో ప్లే కార్డులు పట్టుకుని మహిళలు , పురుషులు కళాకారులు 'మాంసాహారం వద్దు.. శాఖాహారం ముద్దు..' అంటూ అవగాహన కల్పించారు. బంగారుపాళ్యం, రామచంద్రాపురం, తదితర ప్రాంతాల నుంచి కళాకారులు తరలి వచ్చినట్లు ధ్యాన మందిరం నిర్వాహకులు భాస్కర్ రెడ్డి చెప్పారు.

మణి మండపానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని పాత వెంకటాపురం పంచాయతీ అగ్రహారం దళితవాడలో చర్చి ముందు మణి మండపం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం తూగుండ్రం పా స్టేట్ పరిధిలో ఉన్న అగ్రహారం దళితవాడ చర్చి మణి మండపనికి పాస్ట్ ట్ రెవరెండ్ జాన్ నవీన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టుట్ సెక్రటరీ రవి, ట్రెజరర్ శాంత కుమార్, అగ్రహారం చర్చి ఉపదేశకులు జీవరత్నం, ఉపదేశకులు దేవేంద్రన్, సబై అనేగర్ సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు సత్య ,వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి -పలమనేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రుకియా బేగం సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు పలమనేరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన బాలికల మిస్సింగ్ కేసు వివరాలు, మహిళల మిస్సింగ్ కేసు వివరాలు గురించి మహిళా కమిషన్ చైర్మన్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సిఐ మురళీమోహన్, ఎస్ఐలు లోకేష్ రెడ్డి , స్వర్ణ తేజ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యలో ప్రగతికి బహుమానం

ప్రజాశక్తి -యాదమరి: యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం.ఇ.హేమలత అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభలో దాతృత్వానికి మారుపేరైన జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తమ తల్లిదండ్రులైన గురువారెడ్డి, రాజమ్మ దంపతుల జ్ఞాపకార్థం "ప్రార్ధన వేదిక "(స్టేజ్)ముందు సుమారు 7,50,000 ఖర్చుపెట్టిగత నెల పిల్లలకు నీడకు షెడ్డును నిర్మించారు. ప్రతి సంవత్సరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ.20 వేలు నగదు బహుమతిని ఇస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది పదవ తరగతిలో అత్యధిక మార్కులు 561/100 సాధించిన కె. పల్లవిని సత్కరించి రూ. 20 వేలు నగదు బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ వెంకటరమణ, మల్లికార్జున,వేణు, కృష్ణమూర్తి, జగన్నాథ్ రెడ్డి, విజయ్ కుమార్, తులసి ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీ పరీక్షలు

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండలం లోని విజలాపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయిలోను, జిల్లా స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలో ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, ఎస్ఎంసి కమిటీ సభ్యులు , ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, రమేష్ , మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి , నాగేశ్వరావు, శివకుమార్, హరీష్, వివేక, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిసెంబరు కల్లా వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరపాలక సంస్థ డంపింగ్ యార్డులో పేరుకున్న వ్యర్థాలను డిసెంబర్ కల్లా తొలగించాలని, జనవరి నుంచి గ్రీనరీ పనులు మొదలు పెట్టాలని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె పట్టాభిరామ్ అధికారులను ఆదేశించారు. సోమవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె పట్టాభిరామ్ సంతపేటలోని నగరపాలక సంస్థ డంపింగ్ యార్డును తనిఖీ చేశారు. డంపింగ్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ పనుల తీరును తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. బయో మైనింగ్ కోసం రూ.13 కోట్లు ఖర్చు పెడుతున్నామని, పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. బయో మైనింగ్ తర్వాత వచ్చే వ్యర్థాలను ఎలా తరలిస్తున్నారు? సిమెంట్ ఫ్యాక్టరీలకు ఎంత వెళుతోంది? రోజుకు ఎంత వ్యర్థాలు మైనింగ్ ద్వారా ప్రాసెస్ చేస్తున్నారు? ఔట్ పుట్ ఎంత వస్తోంది? అని ఆరా తీశారు. స్వయంగా కంప్యూటరులోని రికార్డులను తనిఖీ చేశారు. స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ సాఫ్ట్‌వేతో ఎందుకు ఇంటిగ్రేట్ కాలేదని, రోజు వారి వివరాలు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. 24 గంటల్లో స్వచ్ఛంద కార్పొరేషన్ సాఫ్ట్‌వేర్ తో ఇంటిగ్రేట్ అయి, జరిగిన పనుల వివరాలను అప్‌లోడ్ చేయాలని సంబంధిత కంపెనీ అధికారులను ఆదేశించారు. ప్రాసెస్ చేసిన వ్యర్థాలను పకడ్బందీగా డిస్‌పోజ్ చేయాలన్నారు. ఫ్రెష్ వేస్ట్ ప్రాసె సింగ్ కోసం చిత్తూరు నగరానికి ఒక ప్లాంట్ మంజూరు చేస్తామని, ఇందుకోసం అవసరమైన స్థలాన్ని కేటాయించాలన్నారు. బయో మైనింగ్ జరుగు తున్న తీరును ప్రతివారం తనిఖీ చేయాలని, డ్రోన్ సర్వేతో నివేదిక ఇవ్వాలని మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక కాలనీ వాసులతో మాట్లాడారు. డంపింగ్ యార్డును పూర్తి స్థాయిలో శుభ్రం చేసి వచ్చే వేసవి నాటికి పచ్చదనంతో నింపుతా మన్నారు. జనవరి నుంచి ఏపీ గ్రీన్ కార్పొరేషన్ ద్వారా పచ్చదనం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్‌వో డాక్టరు లోకేష్, పబ్లిక్ హెల్త్ డీఈ పుష్పగిరి నాయక్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటులో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె పట్టాభిరామ్



డ్రైవర్స్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఖాదర్‌బాషా

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఆల్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గం ఇన్చార్జిగా బంగారుపాళ్యం చెందిన ఖాదర్‌బాషాను ఎంపిక చేసినట్టు ఖాదర్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు పూతలపట్టు నియోజకవర్గంలోని అందరి డ్రైవర్ల కు మేలు జరిగే విధంగా ఆల్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విధులు చేపడుతుందని డ్రైవర్ సమస్యలు ఉన్నవారు తెలియజేసినచో వారికి సమస్యలను పరిష్కరించ ఉన్నట్టు జిల్లా కమిటీ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇవ్వడం పట్ల పదవికి తగు న్యాయం చేయనున్నట్టు ఆయన తెలిపారు.

పేదల బతుకుల్లో వెలుగులు: ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-కుప్పం: సీఎం చంద్రబాబు నిరుపేదల ఇంటి పెద్ద కొడుకుగా పేదల బతుకులు వెలుగులు నింపేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం కడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. పి4 కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూల లక్ష్యంగా రూపొందించిన ఈ కార్యక్రమం సుస్థిరమైన సమగ్రమైన అభివృద్ధికి దారి తీసే స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. మేఘ ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ మార్గదర్శిగా వ్యవహరిస్తూ రామకుప్పం మండలంను దత్తత తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, జనసేన నేత నరేష్,ఎంపీపీ డాక్టర్ వెంకటేష్,, ఏరియా హాస్పిటల్ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, రేస్కో డైరెక్టర్ తులసి పాల్గొన్నారు.

బాలిక అనుమానాస్పద మృతి

బాలిక బంధువులు, గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణ మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీ సల్లా ఊరికి చెందిన చంగల్రాయలు కుమార్తె బాలిక లావణ్య ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం పాటలకు విదితమే.. ఈ విషయమై సోమవారం మధ్యాహ్నం మూకుమ్మడిగా బాలిక బంధువులు గ్రామస్తులు ఏకమై పలమనేరు ఏరియా ఆసుపత్రి వద్ద ధర్నాకు దిగి తమకు న్యాయం చేయాలని పట్టుబట్టారు. లావణ్య మృతికి పలమనేరులో ఎంబీఏ చదువుతున్న సుద్దగుండ్లపల్లికి చెందిన హేమరాజు అనే అబ్బాయి కారణమని ఆ అబ్బాయి లావణ్య కు విపరీతంగా పెట్టిన టార్చర్ వల్లనే ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుందని అతడిని కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇతర బాలికలు ఎవరికి ఇటువంటి అన్యాయం జరగకూడదని వారు కోరారు.

వైద్యంలో సాంకేతికత అందిపుచ్చుకోవాలి

రాష్ట్ర ఆరోగ్య బృందం డాక్టర్ సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: వైద్యంలో సాంకేతిక అందపుచ్చుకొని వైద్యం చేయాలని రాష్ట్ర ఆరోగ్య బృందం డాక్టర్ సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం మండలంలోని మొగిలి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం వారి పూర్తి సమాచారం కంప్యూటర్లో తయారు చేసి ఉంచాలని తద్వారా వారికి గతంలో అందించిన వైద్యం ప్రస్తుతం ఉన్న వ్యాధికి వైద్యం అందించేందుకు సులభతరం అవుతుందని కంప్యూటర్లో సాంకేతికత తో వైద్యం అందించడం వలన త్వరగా వ్యాధిని గుర్తించి వారికి తగిన మందుల ద్వారా వ్యాధిని నయం చేయచ్చు అన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగరాజ్ ,డాక్టర్ కిరణ్ ,డాక్టర్ లోహిత్ చెంగల్ రాయలు ఆరోగ్య సూపర్వైజర్ రమాదేవి పలమనేర్ మలేరియా సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆరోగ్య కార్యకర్త చంద్రిక పలువురు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రకృతి మేళాలో హరి కృష్ణా రెడ్డి

ప్రజాశక్తి-పెనుమూరు: పెనుమూరు మండలానికి చెందిన ప్రముఖ అభ్యుదయ ప్రకృతి రైతు ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ప్రకృతి మేళాలో తన వాణి వినిపించారు. పదివేల రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 30, 31 నవంబర్ 1, 2 తేదీలలో ఢిల్లీలోని భారత సహకార సంస్థ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రకృతి మేళాలో హరికృష్ణా రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి అనేక సూచనలు చేశారు. కేంద్ర వ్యవసాయ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంఘాలతోనే దేశం భవిష్యత్తు ఉజ్వలం కాబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పెనుమూరులో హరికృష్ణా రెడ్డి పులిగుంటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని స్థాపించి, 650 మంది రైతులను సభ్యులుగా చేర్చి సంఘాన్ని అద్భుతంగా నిర్వహిస్తున్నారు. రైతులకు కావలసిన పవర్ వీడర్లు, పవర్ స్ప్రేయర్లు, డ్రోన్లు, పశువుల దాన, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ప్రకృతి వ్యవసాయ ఉపకరణాలు అందుబాటులోకి తెచ్చారన్నారు. రైతులు పండిస్తున్న దేశీయ వరి విత్తనాలు ,చిరుధాన్యాలు ,ఉద్యాన పంటలు తమ ఉత్పత్తిదారుల సంఘం ద్వారా మార్కెట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా పూర్తిస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ ,ఎంతో మంది రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. దేశీ ఆవులను పోషిస్తూ ,ప్రకృతి వ్యవసాయం సాగిస్తూ, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు అందిస్తూ, ప్రకృతి వ్యవసాయంలో అద్భుత విజయాలు సాధిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో హరికృష్ణా రెడ్డి సాధించిన విజయాలు, అందించిన సేవలు గుర్తించి కేంద్ర వ్యవసాయ శాఖ ఆయనకు ఢిల్లీలో జరిగే అంతర్జాతీయ ప్రకృతి మేళాకు కు ఆహ్వానం అందించింది. అలాగే ఇక్కడ రైతులు పడుతున్న కష్టాలు, ప్రకృతి వ్యవసాయంలో ఉన్న ఇబ్బందులు, మార్కెట్ చేయడంలో ఉన్న సమస్యలు మేధావుల కమిటీకి సవివరంగా వివరించారు.

బ్యాంకు ఎదుట ఖాతాదారుల ధర్నా

ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలంలోని కొమ్మి రెడ్డి గారి పల్లి గ్రామంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఎదుట డ్వాక్రా మహిళలు, బ్యాంకు ఖాతాదారులు, రైతులు సోమవారం ధర్నా చేపట్టారు. బ్యాంకు మేనేజర్ బ్యాంకుకు రుణాల కోసం వచ్చిన వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, డ్వాక్రా మహిళలుకు లోన్లు ఇవ్వడానికి రోజులు తరబడి బ్యాంకుకు తెప్పిస్తున్నారని ఆరోపించారు. మేనేజర్ కు వ్యతిరేకంగా గ్రామీణ రైతులు మహిళలు తమకు ఈ బ్యాంకు మేనేజర్ అవసరం లేదని, ఇలాంటి మేనేజర్ను ఇక్కడి నుంచి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా విషయం తెలుసుకున్న కల్లూరు ఎస్సై యు వెంకటేశ్వర్లు బ్యాంకు వద్దకు చేరుకుని ధర్నా చేస్తున్న మహిళలను, రైతులను ఉద్దేశించి బ్యాంకు మేనేజర్ ఉమామహేశ్వరరావును వివరాలు అడిగారు. బ్యాంకు మేనేజర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సప్తగిరి గ్రామీణ బ్యాంకు గా ఉన్న బ్యాంకు ను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా మార్చడం పట్ల బ్యాంకులో కొత్త సాఫ్ట్వేర్లు మార్చడం, నెట్వర్క్ సమస్య తోపాటు కొంత ఇబ్బందులు ఉన్నాయని, త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. తాము బ్యాంకు నిబంధనల మేరకు ఖాతాదారులకు సేవలు అందిస్తామని తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

కలెక్టరేట్‌కు అర్జీదారుల తాకిడి

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్ : కలెక్టరేట్లో సోమవారంనిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు హాజరై తమ సమస్యలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ సుమిత్ కుమార్‌కు అర్జీల దారులు వెల్లువెత్తారు. ఎస్ఆర్ పురం మండలం బసివిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి చిరంజీవి తమ గ్రామానికి డ్రైనేజీ, వీధిలైట్లు సమస్యలు, మెయిన్ రోడ్డు దారి లేకుండా అడ్డగిస్తున్నారని, తద్వారా పలు ఇబ్బందులు పడుతున్నామని, మాకు డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు రోడ్డు మార్గం కల్పించగలరని కలెక్టర్ ను కోరగా . . పరిశీలించి చర్యలు తీసు కోవాలని ఎస్ఆర్ పురం గ్రామ పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఐరాల మండలం, పేరయ్య గారి పల్లి గ్రామపంచాయతీ, నెల్లిమందపల్లి గ్రామానికి చెందిన నీరి గట్టి గౌతమ్ కుమార్ తనకు వికలత్వం కలదని ప్రభుత్వం ద్వారా ధ్రువీకరించబడ్డ 90 శాతం వికలత్వం సర్టిఫికెట్ కలిగి ఉన్నా ప్రభుత్వం ద్వారా అందే వికలాంగత్వపు పెన్షన్ ఇంకా మంజూరు కాలేదని ప్రభుత్వం ద్వారా అందజేసే వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించవచ్చని కలెక్టర్‌ను కోరారు.

క్రైం న్యూస్

బాత్ రూమ్‌లో కాలుజారి పడ్డ తమ్ముడు

- తమ్ముడిని మోయలేక తలకు గాయమై అన్న మృతి
- 30 నిమిషాల వ్యవధిలో ఇద్దరూ మృతి

ప్రజాశక్తి -పుంగనూరు: తమ్ముడు బాత్రూంలో కాలు జారిపడి మృతి చెందగా అన్న తమ్ముడుని తీసుకొస్తూ బాత్రూం తలుపు గడియ తగిలి మృతి చెందిన సంఘటన పుంగనూరు పట్టణంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు..మండలంలోని ఏటవాకిలి గ్రామానికి చెందిన లేట్ చంగల్రాయ శెట్టి, లక్ష్మీ దేవమ్మ కుమారులు పురుషోత్తంశెట్టి (75) తమ్ముడు రాధాకృష్ణయ్య శెట్టి (65) మీరు పట్టణంలోని బజారు వీధి నగరి ముందర నిత్యవసర సరుకుల దుకాణం నిర్వహిస్తున్నారు. పురుషోత్తంశెట్టి భార్య పార్వతములుకు పిల్లలు లేరు. రాధాకృష్ణయ్య శెట్టి కలసి ఉమ్మడి కుటుంబం గా ఉన్నారు. సోమవారం రాత్రి రాధాకృష్ణయ్య శెట్టి బాత్రూమ్ లోకి వెళ్ళగా కాలు జారిపడి మృతి చెందాడు. వెంటనే అన్న పురుషోత్తమ శెట్టి తమ్ముడి మృతదేహాన్ని బాత్రూంలో నుంచిహాలు లోకి తీసుకొస్తుండగా బాత్రూం తలుపు గడియ తలకు బలంగా తగిలింది. తమ్ముని మృతదేహాన్ని హాలులో పడుకోబెట్టి కుటుంబ సభ్యులు సహాయంతో పురుషోత్తంశెట్టిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందాడు. తలకు బలమైన గాయం తగ లడంతోనే పురుషోత్తం చెట్టి మృతి చెందాడని వైద్యులు తెలిపారు. అన్నదమ్ములిద్దరూ 30 నిమిషాల వ్యవధిలో మృతి చెందడంతో బజారు వీధి వైశ్యులు, కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అన్నదమ్ములు ఇద్దరూ కలిసి ఎంతో అన్యోన్యంగా ఉండేవారని వీరి మృతి పలువురిని దిగ్భ్రాంతికి గురిచేసింది.

కోడి పందెం రాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి - రొంపిచెర్ల : కోడిపందేలు ఆడుతున్న ముగ్గురు కోడి రాయుళ్ల ను అదుపులోకి తీసుకొని రూ.2100 నగదు, 2 కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. రొంపిచెర్ల మండలంలోని బొమ్మయ్య గారి పల్లి గ్రామ పంచాయతీ రామాపురం సమీపంలోని ఎద్దుల గుట్ట వద్ద వున్న స్టోన్ క్రషర్ వద్ద మామిడి తోటలో కోడిపందేలు ఆడుతున్నారని అందిన రహస్య సమాచారం మేరకు దాడి చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి దగ్గర నుండి రూ.2100 నగదును, రెండు కోళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ సుబ్బారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కారు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి - రొంపిచెర్ల : కారు ఢీకొని వృద్ధురాలు కు తీవ్ర గాయాలైన సంఘటన జాతీయ రహదారిలోని రొంపిచెర్ల క్రాస్ రోడ్డులో సోమవారం చోటుచేసుకుంది. రొంపిచెర్ల మండలం, గానుగ చింత గ్రామపంచాయతీ, జగడంవారి పల్లికి చెందిన ఎం రాజమ్మ (67) రొంపిచెర్ల క్రాస్ రోడ్డు నుంచి అన్నమయ్య జిల్లా పీలేరుకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా పీలేరు వైపు నుంచి కారు (ఏపీ 40 ఎఫ్ టి 4422) అతి వేగంగా వచ్చి వృద్ధురాలుని ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజమ్మ ఎడమ కాలు పూర్తిగా రెండుగా విరిగిపోయింది. శరీరంపై పలు గాయాలయ్యాయి. గాయపడిన రాజమ్మ ను చికిత్స నిమిత్తం తిరుపతి జిల్లాలోని చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రధమ చికిత్స చేశారు. ఆమెకు కాలు విరిగిడం తో చికిత్స కోసం పీలేరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కారు తిరుపతికి చెందిన సుధాకర్ దిగా రొంపిచెర్ల పోలీసులు గుర్తించారు. రొంపిచెర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అనుమానాస్పద మృతిపై దర్యాప్తు : సీఐ

ప్రజాశక్తి-పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పంచాయతీ మండలం లో చోటుచేసుకున్న బాలిక అనుమానాస్పద మృతి పై పలమనేరులో ప్రెస్ మీట్ నిర్వహించిన పలమనేరు రూరల్ సీఐ పరశురాముడువివరించారు. ఆదివారం సాయంత్రం బాలిక అనుమానాస్పద మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం బాలిక తండ్రి చంగల్ రాయులు ఆరోపణల ప్రకారం పంజాని మండలం మర్లపల్లి కి చెందిన పలమనేరులో ఎంబీఏ చదువుతున్న హేమరాజునే తమ కూతురి మృతికి కారణమని చేసిన అనుమానాలపై దర్యాప్తు ముమ్మరం చేస్తున్నామని, త్వరలో నిజా నిజాలు తేల్చి ఆ అబ్బాయి పై ఆరోపణలు రుజువైతే సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి శిక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ మురళీమోహన్ పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు రొంపిచెర్ల విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - రొంపిచెర్ల : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు రొంపిచెర్ల మండల విద్యార్థి ఎంపిక అయినట్లు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మీ తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న నిఖిల్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పలు పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని మండల, నియోజక వర్గ, జిల్లా స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన నిఖిల్ ను రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26 నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఆవరణలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు , విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో జరిగే పోటీల లో పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నిఖిల్ ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

అలసత్వం చేయొద్దు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ఎస్పి ఆదేశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కారం విషయంలో అలసత్వం చేయొద్దని ఎస్పి తుషార్ డూడి అధికారులకు సూచించారు. సోమవారం ఎస్పి స్వయంగా 47 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్, అడ్మిన్ న్చార్జ్ ఎస్ఆర్‌రాజశేఖర రాజు, డి.టి.సి డి.ఎస్పీ జె.రాంబాబు పాల్గొన్నారు. లి"ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం"లి అని ఎస్.పి గారు అన్నారు. లిఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలనిలి సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్సీతో ఎన్‌టిఏ నేతల చర్చలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: సోమవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ని కుప్పంలో వారి స్వగృహంలో ఎన్‌టిఏ నాయకులు కలసి ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన లెట్ నోటిఫికేషన్ గురించి, ఎంఈవోల బదిలీలు, ఎంటిఎస్ ఉపాధ్యాయుల పలు న్యాయమైన సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. సానుకూలంగా స్పందించి విద్యా శాఖ మంత్రి తో చర్చించి ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కారం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పలమనేరు మున్సిపల్ కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి-పలమనేరు: చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా ఏపీ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం పలమనేరు పురపాలక సంఘం కార్యాలయానికి సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని కంపోస్ట్ యార్డును, అక్కడ నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద యూనిట్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అపంతరం సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘ పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారికి అందుతున్న మెడికల్ క్యాంపులు, గ్లౌజులు దుస్తులు, షూలు మొదలైన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.